# K.T.S.GOVERNMENT DEGREE COLLEGE

Rayadurg,Anantapur District,Andhra Pradesh-515865

Accredated by NAAC with B+ Grade

Affliiated to Sri Krishna Devaraya University

Estd.in 1981

https://www.gdcrayadurg.ac.in

Mail:jkc.gdcrayadurg@gmail.com



RAYADURG'S

# K.T.S.CHRONICLE

Rayadurg : Sept - 2025 | Volume: 33 | Issue: I | Shramayeva jayate

## Principal's Foreword

One more month Passed in K.T.S.GDC, Rayadurg Journey, in this month of August, K.T.S. Govt. Degree. College has involved in various activities like NSS&NCC etc ........

## EDITORIAL BOARD

**Dr. K. Lakshmi Narayana : Principal**

Dr. Srinivasulu : Vice Principal

Dr. A. Sunil Kanna : Lecturer in English

Sri.B. Pal Raju : Lecturer in English

CONTENTS

1. Felicitations to Dr Vijaya Kumar
2. Awareness on Oral Hygiene
3. Adventure Camp by NCC Cdt J Gowtham Raj
4. Kavi Samrat Sri Viswanatha's Birth Anniversary celebrations
5. Special applause to winners of KTS by Enaadu
6. Old Students 'Get Together' meet 2005-08 Batch
7. Awareness Programme on Aids & Malaria by NSS
8. Hindi Diwas by Dept of Hindi
9. Ozone Layer Day by Dept of Chemistry and Botany 16th Sept
10. International Microorganisms Day Celebrations 17th Sept
11. Grand Welcome to Cdt Asia Bhanu
12. Awareness Programme on Cyber Crimes on 19.09.2025
13. SASA Programme on 3rd Saturday
14. Educational Tour by B.Com students for 3 days
15. NSS Day Celebrations 24th Sept

# BEST TEACHER AWARD

Dr A S VIJAY KUMAR has been awarded Best Teacher by Council for Skills and Competencies (CSS India) for the year 2025.

He has been the mentor for both Short Term and Long Term Internships in the college for the last few years.

The college principal and the staff congratulated and felicitated the awardee for this outstanding achievement.




1. **Felicitations to Dr.A.S.Vijay Kumar Lecturer in Botany being honored as Best Mentor by CSC India on 06.09.2025**

# Press clippings on Best Teacher

## ఉత్తమ గురువు అవార్డు పొందిన...

## కే.టీ.ఎస్ అధ్యాపకుడు



రాయదుర్గం (అనంత భూమి):- పట్టణ పరిధిలోని కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఏ ఎస్ విజయ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 2025 సంవత్సరానికి ఉత్తమ గురువు అవార్డు గ్రహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ తెలియజేశారు. కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటీసియన్సీస్ (సి.యస్.సి. ఇండియా ) సంస్థ రాష్ట్రంలో నలుగురిని ఈ అవార్డుకు ఎంపిక చేయగా అందులో విజయ్ కుమార్ ఉండడం కళాశాలకు గర్వ కారణమని ఆయన తెలిపారు.విద్యార్థుల విజయానికి, మార్గదర్శకత్వంతో, అంకితభావంతో అత్యుత్తమ కృషి చేసినందుకు ఉత్తమ గురువు అవార్డు ఆ సంస్థ అందించినట్లు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఏ.ఎస్ విజయ్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలుపుతూ సన్మానించారు.

06:51



**Awareness on Oral Hygiene”**

At the local K.T.S. Government Degree College, under the guidance of the College Women Empowerment Cell, an awareness program on oral hygiene was organized today for the students. Local dentist Dr. K. Padmaja attended as the chief guest.On this occasion, the college principal Dr. K. Lakshminarayana addressed the gathering, saying that just as students should give importance to health, they should also increase awareness about oral hygiene, stay alert about dental diseases, and protect dental health. He mentioned that a beautiful smile requires healthy, white teeth.




## 2. Awareness programme on Dental Hygiene was conducted by WEC on 06.09.2025

# Awareness Programme on Oral Hygiene

Dentist Dr. Padmaja explained to the students about the precautions to be followed regarding oral hygiene and the importance of maintaining a clean mouth. She explained the causes of bad breath. She advised that substances harmful to dental health, such as tobacco and gutka, should not be consumed, and excessive intake of sweets should be avoided. She also mentioned that people under extreme stress are more likely to lose their teeth early.In response to questions from students about crooked teeth, misaligned teeth, and related treatment costs, she clarified that many modern treatments are available to correct such issues. The expenses vary depending on the doctor's seniority and the materials used, so an exact amount cannot be specified.




**Awareness programme on Dental Hygiene was conducted by WEC on 06.09.2025**

# Press clippings on Oral Hygiene

## నోటి పరిశుభ్రత పై అవగాహన



రాయదుర్గం (అనంతభూమి):- పట్టణ కేంద్రంలోని కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నోటి పరిశుభ్రత పై విద్యార్థిని విద్యార్థులకు ఒక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక డెంటిస్ట్ కే పద్మజ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ.. విద్యార్థినీ,విద్యార్థులు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చినట్లుగానే నోటి పరిశుభ్రత పై అవగాహన పెంచుకొని పళ్లకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. అందంగా నవ్వు నవ్వడానికి ఆరోగ్యవంతమైన తెల్లని పళ్ళు ఉండాలని అన్నారు. డెంటిస్ట్ పద్మజ విద్యార్థి. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నోటి శుభ్రత కు సంబంధించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి, నోటి శుభ్రత అవసరాన్ని తెలిపారు. నోటి దుర్వాసన రావడానికి గల కారణాలను వివరించారు. పంటి ఆరోగ్యాన్ని పాడు చేసే పదార్థాలు తంబాకు, పొగాకు నమలకూడదని తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోరాదని, ఎక్కువ ఒత్తిడికి గురయ్యే వారికి తొందరగా పళ్ళు ఊడిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఎత్తు పళ్ళు ,వంకర పళ్ళు మొదలైన వాటికి ఎంత ఖర్చవుతుందన్న విద్యార్థిని విద్యార్థుల ప్రశ్నలకు ఆమె సమాధానమిస్తూ వాటికి పలు రకాలైన ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వాటిని సరిచేసుకోవచ్చునని అన్నారు. వాటికి అయ్యే ఖర్చు డాక్టర్ సీనియార్టీని బట్టి ఉపయోగించే మెటీరియల్ ను బట్టి ఉంటుందని ఇంత ఖర్చవుతుందని చెప్పలేమని అన్నారు. పచ్చగా మారిన పళ్ళను ఏ విధంగా తెల్లగా మార్చుకోవచ్చునని అడిగిన ప్రశ్నలకు ఆమె యూట్యూబ్లో చెప్పే నాటు వైద్యాల వల్ల పళ్ళు తెల్లగా మారవని దేనికైనా డాక్టర్ని సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకొని పళ్ళ తెలుపును మెరుగు పరుచుకోవచ్చునన్నారు. పళ్ళు గురించి అడిగిన ప్రశ్నలన్నింటికీ ఆమె చక్కగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు అతిథి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త ఫరీసా పిర్దోస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు బాబు, విజయ్ కుమార్,జి.సి.వి ప్రసాద్, లక్ష్మీనారాయణ అమీర్ హుస్సేన్,రఘు,చంద్రశేఖర్ , ఆంజనేయులు,నాగమణి,వనిత,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జి కోదండ రాములు, డి నారాయణ,సి.దొడ్డనాగప్ప. విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నోటి శుభ్రతపై అవగాహన

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** నోటికి, పళ్లకు హానిచేసే పదార్థాలకు దూరంగా ఉండాలని దంత వైద్యురాలు పద్మజ సూచించారు. పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నోటి పరిశుభ్రతపై ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఫరీసా పిర్దోస్, బాబు, ప్రసాద్, అమీర్, చంద్ర, నారాయణ, నాగమణి, వనిత, కోదండరాములు, దొడ్డనాగప్ప పాల్గొన్నారు.

## ADVENTURE CAMP

Gowtham Raj, a second-year Bachelor of Science student, has returned to campus following a successful and exhilarating adventure camp in Dirang, Arunachal Pradesh. Gowtham was one of several students to participate in the week-long program, which concluded on September 9, 2025. The camp aimed to foster leadership, resilience, and survival skills through a series of challenging outdoor activities.

Gowtham said, "Participating in an NCC adventure camp is a dream for many cadets, and the opportunity to attend one at Dirang is particularly special. These camps are more than just adventure; they are about fostering courage, leadership, and a spirit of service. They instill in us the values of unity and discipline, which are the very bedrock of the NCC."




**3. J. Gowtham Raj, II B.Sc student returned successfully after attending the adventure camp at Dirang, in Arunachal Pradesh. 09.09.2025**

# Press clippings on Adventure Camp

ఈనాడు
epaper.eenadu.net

## పర్వతారోహణలో గౌతమ్‌రాజ్ భేష్

**రాయదుర్గం:** కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి జక్కా గౌతమ్‌రాజ్ అరుణాచల్ ప్రదేశ్‌లో ఇటీవల పర్యాతారోహణలో పాల్గొని వచ్చిన సందర్భంగా మంగళవారం పలువురు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణ, ఎన్‌సీసీ సీటీవో బాలనరసింహులు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 10/09/2025 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR. ) PageNo :



CELEBRATIONS

Department of Telugu celebrated Kavisamrat Sri Viswanatha Satyanarayana's birth anniversary on September 10, 2025. The Telugu writer was born on September 10, 1895.




**4. Birth Annviesary celebrations of Kavisamrat Sri Viswanatha Satyanarayana by Dept of Telugu on 10.09.2025**

Special story was published for the outstanding success of the students.

Left: Cdt Gowtham Raj

Right : Vani Omeswari



## ఆసియాలోనే ఎత్తైన కృత్రిమ గోడ అధిరోహించా

అరుణాచల్ ప్రదేశ్‌లోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ ఇంజినీరింగ్ అండ్ స్పోర్ట్స్' ఆధ్వర్యంలో ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 4 వరకు జాతీయ స్థాయిలో నిర్వహించిన 'ట్రెక్కింగ్' పోటీల్లో ప్రతిభ చూపా. శిలలు ఎక్కటం, ఎత్తయిన ప్రదేశం నుంచి మరొక ఎత్తయిన ప్రదేశానికి వేలాడదీసిన కేబుల్ ద్వారా వెళ్లడం, కిందకు జారడం, నదిని దాటడం తదితర సాహసోపేత పోటీల్లో పాల్గొన్నా. ఆసియా ఖండంలోనే ఎత్తయిన 22 మీటర్ల కృత్రిమ గోడను అధిరోహించా.

**- జక్కా గౌతమ్‌రాజ్, బీఎస్సీ(ద్వితీయ), కేటీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

# పేదింటి బిడ్డలు... పోటీల్లో మెరికలు

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపుతున్న యువత

న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం, రాయదుర్గం

పరిస్థితులు వేరైనా నిర్ణయించుకున్న లక్ష్యం బలంగా ఉంటే.. సాధనకు అన్నీ కలిసివస్తాయని నిరూపిస్తున్నారీ విద్యార్థులు. పుట్టుకతోనే పేదరికం వెంటాడుతున్నా.. చదువుతోపాటు క్రీడలు, ఇతరత్రా పోటీల్లో రాణిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. బాలురకు ఏమాత్రం తీసిపోని విధంగా బాలికలు కూడా సత్తాచాటుతున్నారు. జిల్లా, జోనల్ స్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపారు. తద్వారా తల్లిదండ్రులు, చదువుకుంటున్న విద్యాలయానికి పేరుతెస్తుండటం గమనార్హం.

### నెల రోజులు తర్ఫీదు పొందా

రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఇటీవల విజయవాడలో నిర్వహించిన వ్యాస రచనలో పోటీల్లో రెండో స్థానంలో నిలిచేందుకు నెల రోజులకుపైగా కష్టపడ్డా. తల్లిదండ్రులు వెంకటప్పల్లయ్య- పుష్పలతలు కూలీ పనులు చేసుకొంటూ అక్కాచెల్లెళ్లయిన మమ్మల్ని చదివిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు నారాయణ, గోవర్ధన్, వినోద్‌లు రచనలో తర్ఫీదు ఇచ్చారు. గతంలో అందరి సహకారంతో అనేకసార్లు వ్యాస రచనలో బహుమతులు అందుకున్నా.

**- ఓమేశ్వరి, బీఎస్సీ(ఫైనల్), కేటీకే ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

### జాతీయస్థాయిలోనూ సత్తాచాటుతా

ఇటీవల బాపట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హైజంప్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యా. మాది రాప్తాడు మండలం కొడిమి గ్రామం. అమ్మానాన్నలు సుబ్బరాయుడు- భారతి స్థానిక సిమెంట్ పరిశ్రమలో కూలీలుగా పనిచేస్తారు. క్రీడలపై ఆసక్తిని గుర్తించిన ప్రిన్సిపల్ షాజిదా, పీఈటీ ప్రీతిలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జాతీయ స్థాయిలో పోటీల్లోనూ గెలుపొందేందుకు నిత్యం సాధన చేస్తున్నా.

**- మధుశ్రీ, జ్యోతిబాపులే గురుకులం, డి.హీరేహాళ్**

Date : 11/09/2025 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, ) PageNo : 03

## Congratulations to winners of KTS Govt Degree College: Special story by Enadu on 11.09.2025

In Rayadurgam, alumni from the 2005-2008 batch of KTS College held a reunion to honor their former teachers. The event fostered a sense of community as old friends reconnected and reminisced.

**Felicitating teachers**: The alumni expressed their gratitude by honoring the teachers who shaped their college years.

**Good vibrations:** Students and teachers shared heartfelt moments, recalling memories and catching up on each other's lives.

**Involving current staff**: The present principal, vice-principal, and staff were also present, joining the alumni in the celebration.

**Celebration:** The event concluded with singing and dancing, with family members also joining in the joyful festivities.




## 6. Old Students 'Reunion' event on 14.09.2025

**Symbolic donation**:

After 20 years of their competition from the college, As a token of thanks, the batch donated an idol of the Goddess Saraswathi to the college.

Celebration: The event concluded with singing and dancing, with family members also joining in the joyful festivities.



**Presentation of Idol of Goddess Saraswathi to the College by Alumni of 2005-2008 batch**

# Press Clippings on Get Together Celebrations

epaper.eenadu.net

## అ'పూర్వ' సమ్మేళనం

**రాయదుర్గం పట్టణం:** పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు(2005-2008) ఆదివారం ప్రస్తుత ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. అంతా ఒక చోట చేరి సంతోషంగా గడిపారు. పలువురు అధ్యాపకులను సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణస్వామి, మాధురి, వెంకటేశులు, ఎర్రిస్వామి, రామాంజనేయులు, కోదండరాములు, పూర్వ విద్యార్థులు ఆంజనేయులు, శ్రీరాములు, సోము, ఉమేశ్, సురేశ్ లక్ష్మి, సుధ, అర్చన పాల్గొన్నారు.



**కుటుంబ సభ్యులు, అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు**

Date : 15/09/2025 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR. ) PageNo :

సాక్షి



**డిగ్రీ కళాశాలలో ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు**

## 'అపూర్వ' సమ్మేళనం

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2005–08 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. 70 మంది పూర్వ విద్యార్థులు, గురువులు హాజరయ్యారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపారాలు, వివిధ వృత్తుల్లో స్థానికంగానే కాకుండా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. సమ్మేళన సమావేశంలో గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. సమ్మేళానికి పూర్వ విద్యార్థులు అంజి, శ్రీరామ్, ఉమేష్, టీటీపీ గోవిందు, సోము, శివ, లక్ష్మి, మాలతి, సుధ, నందిని, అర్చన తదితరులు అందరినీ సమీకరించారు. పూర్వవిద్యార్థులంతా కలిసి కళాశాలకు సరస్వతీ విగ్రహాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు బాబు, రాధాకృష్ణ, వెంకటేష్, నారాయణస్వామి పాల్గొన్నారు.

15/09/2025 | Rayadurgam | Page : 9
Source : https://epaper.sakshi.com/

KTS Government Degree College Rayadurgam Awareness Conference An awareness conference on malaria was held at the local KTS Government Degree College today under the auspices of NSS. Inaugurating the conference, college principal Dr. K Lakshminarayana said that students should be prepared to increase awareness about this and prevent it from happening, as well as to increase awareness among the public. He sarcastically said that a person who sets nets for many animals sets nets himself out of fear of one thing, that is, putting up mosquito nets out of fear of mosquitoes. Taluka Sub-Unit Officer Nagendra Prasad explained the life cycle of mosquitoes and the diseases they cause, malaria, dengue typhoid, brain swelling and filariasis. He said that everyone should take responsibility for the task of preventing mosquitoes from breeding and biting, only then can we protect ourselves and our society from mosquito-borne diseases.



**7. Awareness Programme on AIDS & Malaria conducted by NSS in association with Mass Ed, an NGO on 15.09.2025**

## ఐ.ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ ఈవెంట్మ్స్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ-రాయదుర్గం

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసులు అధ్యాపకులు, బాబు, విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ కోదండరాములు, దొడ్డ నాగప్ప, విద్యార్థి విద్యార్థులు మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది ఎర్రి స్వామి, రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మలేరియా మెడికల్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్

# Press Clippings on AIDS & Malaria

ఈనాడు
epaper.eenadu.net

## హెచ్ఐవీపై అప్రమత్తత అవసరం

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఐసీటీసీ కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ పీవో నీలకంఠ పాల్గొన్నారు. ● పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులు దరిచేరవని మలేరియా నివారణ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. కేటీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మలేరియా, టైఫాయిడ్, డెంగీ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు.

Date : 16/09/2025 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR. ) PageNo :

## విద్యార్థులకు సీజన్ వ్యాధులపై... అవగాహన



**రాయదుర్గం (అనంతభూమి):–** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు మరియు వాటి నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం ను మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయో, వాటి లక్షణాలు, అలాగే ప్రారంభ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరణాత్మకంగా తెలియజేశారు. ముఖ్యంగా ఇంటి ఆవరణలో, కళాశాల ప్రాంగణంలో లేదా పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఎందుకంటే నిల్వ నీరు దోమల పెరగడానికి ప్రధాన కారణమని, అలా పెరిగిన దోమల ద్వారా ప్రాణాంతక వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని వివరించారు. అలాగే దోమల నివారణకు రిపెలెంట్లు వినియోగించడం, సాయంత్రం వేపాకు పొగ వేసుకోవడం, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడటం చేయాలన్నారు. శుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించడం, చెత్త పేరుకుపోకుండా చూడడం వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. యువతలో అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలో వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తాము మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులు,పొరుగువారికి కూడా ఈ సమాచారం చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి ,రవిశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ కే లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

06:08

## CELEBRATIONS OF HINDI DIWAS

Hindi Day program in collegeNational Hindi Day was celebrated today at the local KTS Government Degree College. Addressing the gathering, the college principal Dr. K Lakshminarayana said that Hindi is one of the most widely spoken languages in the world, and Hindi is the most widely spoken language in India. Even if we go to another state in our North India, if we have to continue our daily language activities, we should learn to speak Hindi, only then will we be able to continue our life activities in other states. Students should realize that learning more languages also increases our memory power.

He said that learning multiple languages will also help reduce the forgetfulness disease Alzheimer's that we get. College Hindi teacher G Kodandaramulu, speaking, said that learning Hindi language will provide opportunities to get any job in North India and Hindi language is mandatory for holding central government jobs. On this occasion, prizes were given to the students who scored the highest marks in Hindi language. Telugu teacher D. Narayana and Hindi studies students participated in this program.




**8. Hindi Diwas by Dept of Hindi on 15.09.2025**

# Press Clippings on Hindi Diwas



ప్రజాశక్తి

## హిందీ భాష నేర్చుకోవాలి

**ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్**

హిందీ భాష నేర్చుకోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఉపయోగకరంగా ఉంటుందని కెటిఎస్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ హిందీ దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువమంది మాట్లాడుతున్న భాషల్లో హిందీ కూడా ఒక్కటని గుర్తు చేశారు. హిందీ అధ్యాపకులు కోదండరాములు మాట్లాడుతూ ఉత్తర భారతంలో ఉద్యోగం చేసేందుకు హిందీ భాష ఉపకరిస్తుందన్నారు. హిందీ భాషలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎయిడ్స్ నివారణ పై అవగాహన**

ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date: 2025-09-16, Edition:Anantapur, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com



"International Ozone Layer Preservation Day"

The International Ozone Layer Preservation Day was celebrated grandly at the local KTS Government Degree College today under the joint auspices of the Departments of Botany and Chemistry. Speaking on the occasion, the College Principal Dr. K Lakshminarayana said that every human being should take the responsibility of preserving the ozone layer and only then will we be able to preserve the ozone layer because today, in the name of convenience, humans are doing things that cause inconvenience to nature, and the use of things like refrigerators and air conditioners is increasing day by day, which is damaging the ozone layer that protects the earth.

Vice Principal Dr. B Srinivasulu and the faculty team shared the stage and said that it is necessary to do things to preserve the balance of nature and thus formulate necessary laws and rules for human life activities. On this occasion, the science students organized a wonderful poster exhibition to create awareness about the ozone layer. The Principal and the faculty team congratulated the students for their talent.




# 9. World Ozone Day Celebrations

# Poster presentation, prize distribution in celebrations








## World Microorganisms Day

"World Microorganisms Day" was celebrated today under the auspices of the Microbiology Department at the local KTS Government Degree College. Addressing the gathering organized on this occasion, the college principal, Dr. K. Lakshminarayana, said that the students of the Microbiology Department actively participate in every program held in the college, and in the same way, if you study microorganisms well and impart the knowledge you have gained to the students of the Commerce and Arts departments in the college, you will have expanded the knowledge. He called upon you to not only learn about microorganisms that are useful for the human body, but also to share the knowledge you know with the people.




## 10. International Microorganisms Day Celebrations

**World Microorganisms Day**

Vice Principal Dr. B Srinivasulu and faculty member Parisa Pirdhosh said that the students should know about the job opportunities available by studying Microbiology and seize those opportunities. Microbiology teachers Jakkala Kiran and Govardhan said on this occasion that millions of microorganisms enter the body at the time of birth and the body is protected from bad microorganisms by the mother's immunity power.

They want everyone to know that the journey of human life is intertwined with microorganisms. They assured that if the students of microbiology study develop more interest and try to move forward, our efforts will always be there to make them useful.

On this occasion, prizes were given to the students who scored the highest marks in microbiology. Similarly, a prize was given to C. Omeshwari Vani, who secured second place in the State Level Competition on the Right to Information Act, on behalf of the department. Vice Principal Dr. B Srinivas, teachers Parisa Firdous, Lakshminarayana, D Narayana G. Kodandaramulu, C. Dodda Nagappa, Vinod Kumar, Anjaneyulu and others participated in this program.




# International Microorganisms Day Celebrations

# Press clippings on Microorganisms Day






అనంత భూమి

# ప్రపంచ సూక్ష్మజీవుల దినోత్సవం..

రాయదుర్గం(అనంతభూమి) : పట్టణ కేంద్రంలోని కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ సూక్ష్మజీవుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... కళాశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ సూక్ష్మ జీవశాస్త్ర విభాగ విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొంటూ ఉంటారని, ఇదే క్రమములో సూక్ష్మజీవుల గురించి చక్కగా అధ్యయనం చేస్తున్న మీరు, మీరు పొందిన జ్ఞానాన్ని కళాశాలలో కామర్స్ ఆర్ట్స్ విభాగాల విద్యార్థినీ, విద్యార్థులకు కూడా అందజేసినట్లయితే మీరు జ్ఞానాన్ని విస్తరింపజేసిన వారవుతారన్నారు. మానవ శరీరానికి ఉపయోగపడే సూక్ష్మజీవులు గురించి మీరు తెలుసుకోవడమే కాకుండా మీకూ తెలిసిన జ్ఞానాన్ని ప్రజలకు కూడా తెలియజేయాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసులు, అధ్యాపకురాలు పరీసా ఫిర్దోస్ మాట్లాడుతూ... మైక్రోబయాలజీ అధ్యయనం చేయడం వలన ఉద్యోగ అవకాశాలు ఏమున్నాయో తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులు ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మైక్రో బయాలజీ అధ్యాపకులు జక్కల కిరణ్ మరియు గోవర్ధన్ మాట్లాడుతూ.... మానవుని ఉత్పత్తిలోనే లక్షల కొలది సూక్ష్మజీవులు దేహంలో వచ్చి చేరుతాయని వాటిలో చెడు సూక్ష్మజీవులను తల్లి యొక్క ఇమ్యూనిటీ శక్తి వలన దేహం రక్షించబడుతుందని పేర్కొన్నారు. మానవ జీవన ప్రయాణం సూక్ష్మజీవులతోనే ముడి పడిందన్న విషయాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు.సూక్ష్మజీవ శాస్త్ర అధ్యయన విద్యార్థినీ, విద్యార్థులు మరింత ఆసక్తిని పెంచుకొని ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తే వారిని ప్రయోజన కారులుగా తీర్చిదిద్దడంలో మా కృషి ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సూక్ష్మజీవ శాస్త్రంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అదే విధంగా సమాచార హక్కు చట్టం రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన సి.టి.మేఘశ్రీ వారికి డిపార్ట్మెంట్ తరఫున బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాసులు, అధ్యాపకులు పరీసా, ఫిర్దోస్,లక్ష్మీనారాయణ, డి నారాయణ జి.కోదండరాములు , సి.దొడ్డ నాగప్ప, వినోద్ కుమార్ ,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## College Cadet Soars to National Heights in AITSC 2025

Congratulations to Cdt Asia Bhanu on her outstanding achievement in representing her college at the All India Thal Sainik Camp (AITSC) in Delhi. It's great to hear that she was selected for the map reading category and received such strong support and recognition from her college, fellow cadets, and family.

**The journey to the top:** Cdt Bhanu's path to the national camp was paved with hard work and multiple selection camps. Her intensive training included three camps at Ananthapuram (Trg I, Trg II, and Trg III), where she distinguished herself and earned her place at the national level.




**11. Grand Welcome to Cdt Asia Bhanu, AITSC-Delhi 2025**

# Sharing experiences by Cdt Asia Bhanu

- **A standout performance:** From September 2 to September 17, Cdt Bhanu competed against the best cadets from across the country in Delhi. Her selection in the highly technical "Map Reading" category showcases her exceptional navigational and topographical skills.
- **A campus celebrates its champion:** The college's leaders, including the Principal, Vice Principal, and CTO, extended their heartfelt congratulations to Cdt Bhanu upon her return on September 18. This national recognition is seen as a source of immense pride for the entire institution.
- **Sharing the inspiration:** In a special event, Cdt Bhanu shared her experiences and journey with her fellow cadets. Her story of perseverance and success will undoubtedly inspire others to aim for similar national-level achievements in NCC activities. She expressed her gratitude to the college faculty and her family for their unwavering support.
- **Family recognition:** Acknowledging the crucial role of parental encouragement, the college also applauded Cdt Bhanu's parents during a felicitation ceremony. The support of her family was highlighted as a key factor in her success.
- **Fostering a culture of excellence:** This landmark achievement demonstrates the college's commitment to nurturing student talent and providing a platform for cadets to excel on a national stage.






# Press Clippings of felicitations

ప్రజాశక్తి

## ఆసియాభానును స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్**

విద్యార్థిని ఆసియా భానును స్ఫూర్తిగా తీసుకోవాలని కెటిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆసియా భాను బీఎస్సీ ద్వితీయ సంవత్సరం (భౌతిక శాస్త్రం) విద్యను అభ్యసిస్తోంది. ఎన్‌సిసి క్యాడేట్ ఆసియా భాను ఆల్ ఇండియా తల సైనిక్ క్యాంపునకు ఎంపికై ఢిల్లీలో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఇంటి నుంచి బయటకు పంపడమే గగనమైన వారింట విద్యార్థిని కృషిని గుర్తించిన తల్లిదండ్రులు ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థిని, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి సత్కరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గం చాలా మారుమూల ప్రాంతమైనప్పటికీ ఈ ప్రాంత విద్యార్థులు చాలా విషయాల్లో ముందుంటారని ఆసియా భాను నిరూపించిందన్నారు. ఆసియా భానును స్ఫూర్తిగా తీసుకుని ఎన్‌సిసి క్యాడేట్లు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సమన్వయకర్త ఫరిసా ఫిర్దోస్, ఎన్‌సిసి సిటిఒ బాల నరసింహులు, అధ్యాపక బృందం, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆసియా భాను, తల్లిదండ్రులను సన్మానిస్తున్న అధ్యాపకులు

Date: 2025-09-19, Edition:Anantapur, Pg.No: 8
Source: https://epaper.prajasakti.com

ఈనాడు
epaper.eenadu.net

## థల్ సైనిక్‌లో రాణించిన విద్యార్థిని

**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** ఆల్ ఇండియా సైనిక్ క్యాంపునకు దుర్గం విద్యార్థిని ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని అసియా భాను, తల్లిదండ్రులను సత్కరించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అసియాభాను పది శిబిరాల్లో ప్రతిభ చాటి 11వ ఆల్ ఇండియా థల్ సైనిక్ క్యాంపులో శిక్షణ పూర్తి చేయడం గర్వకారణం అన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఎన్సీసీ సీటీవో బాలనరసింహులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 19/09/2025 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR. ) PageNo :

సాక్షి

## ఆలిండియా సైనిక్ క్యాంపునకు ఎన్‌సీసీ క్యాడెట్



ఎన్‌సీసీ క్యాడెట్ ఆసియాబానును అభినందిస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: ఆలిండియా తల సైనిక్ క్యాంపునకు కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ ఆసియాబాను ఎంపికైంది. ఈమె డిగ్రీ కళాశాలలో బీఎస్సీ భౌతికశాస్త్రం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆసియాబాను ఆలిండియా సైనిక్ క్యాంపునకు ఎంపికై ఢిల్లీలో శిక్షణ పూర్తి చేసుంది. తల సైనిక్ క్యాంపునకు ఎంపికైన ఆసియాబాను ఢిల్లీకి వెళ్లడానికి ముందు 10 నుంచి 11 క్యాంపుల్లో అంచెలంచెలుగా శిక్షణలో ప్రావీణ్యం సాధించి, ఢిల్లీ స్థాయికి ఎంపికయినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఎన్‌సీసీ సీటీవో బాల నరసింహాలు తెలిపారు. ఢిల్లీస్థాయిలో ఎంపికైన ప్రతిభ చూపిన ఆసియాబాను ప్రోత్సహిస్తూ గురువారం అభినందన సభ నిర్వహించారు.

19/09/2025 | Rayadurgam | Page : 9
Source : https://epaper.sakshi.com/

<u>**“Awareness through Safety Vehicle Program"**</u>

Today, at the local KTS Government Degree College, awareness was created on cyber crimes through a safety vehicle as per the orders of Anantapur District SP Jagadish. As part of this, the police showed videos on how cyber crimes are committed, road safety, child marriages, and good touch and bad touch through an LED projector. Later, the college principal Dr. K Lakshminarayana addressed the students and said that through these videos, you should be aware of these and be vigilant. You should be aware of the way cyber crimes are happening from time to time and also make those around you aware. Parisa Firdos, coordinator of the college's women empowerment department, said that girls should especially know about child marriages and good touch and bad touch and report such problems to the police if they encounter such problems. Shakti Team ASI Vijay, Head Constable Nazir, NCC CTO Bala Narasimhulu, faculty member Jakkala Kiran, NSS POs G Kodandaramulu, D Narayana, C. Dodda Nagappa, PD Prashanth and others participated in this program.



## 12. Awareness Programme on Cyber Crimes on 19.09.2025

# Press Clippings on Cyber Crime Awareness

## కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "సురక్ష వాహనం ద్వారా అవగాహన సదస్సు

### హాజరైన విద్యార్థినీ విద్యార్థులు




అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

రాయదుర్గం రూరల్ ,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రాయదుర్గం స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ గారి ఆదేశాల మేరకు సురక్ష వాహనం ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పోలీసులు ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా సైబర్ నేరాలు జరిగే తీరును రోడ్డు భద్రతకు సంబంధించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అలాగే బాల్య వివాహాల గురించి ప్రతి ఒక్కరూ వారి వారి తల్లిదండ్రులకు సమాజంలో అవగాహన కలిగించే వీడియోలను ప్రదర్శించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వీడియోల ద్వారా మీరు చైతన్యవంతులై వీటి పట్ల అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సైబర్ నేరాలు జరుగుతున్న తీరుని తెలుసుకొని మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల మహిళా సాధికారిక విభాగం సమన్వయకర్త పరీసా ఫిర్దోస్ ప్రసంగిస్తూ అమ్మాయిలు ముఖ్యంగా బాల్యవివాహాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి తెలుసుకొని ఆ విధమైన సమస్యలకు గురైనప్పుడు కచ్చితంగా పోలీసులకు రిపోర్ట్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం ఏ.ఎస్.ఐ విజయ్ కానిస్టేబుల్ నజీర్ సీటీవో బాల నరసింహులు అధ్యాపకులు జక్కల కిరణ్ పీవో లు జి కోదండరాములు డి నారాయణ సి.దొడ్డ నాగప్ప పిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



**Highlights of the NSS program and cleanliness drives:**

**Active participation**: Students of the college are known for their active participation in NSS activities. The college also adopted a nearby village, Udegoalam, for NSS activities.

**Event specifics**: A newsletter from January 2022 mentions that a "Clean and Green programme" was conducted. It also notes that NSS unit 1 actively participated in this program, as well as various awareness programs in nearby villages.

**Campus cleaning**: The volunteers' cleanup efforts involved addressing various aspects of the campus, including the removal of weeds and general tidiness. The NSS team also has a history of participating in regular "Clean and Green" activities on campus.

**Leadership and staff support**: These programs are conducted under the guidance and encouragement of the college principal and NSS program officers. Faculty members have also participated in the events alongside the students.

**Inculcating values**: Through these initiatives, the college aims to develop an all-around personality among students and encourage them to serve society. The events also teach the importance of maintaining a hygienic and green environment




## 13. SASA Programme in the college on 3rd Saturday 20.09.2025

# Press Clippings on SASA

## "ప్రకృతికి పచ్చదనమే అందం"




**రాయదుర్గం సెప్టెంబర్ 20. అనంత జనశక్తి న్యూస్.**

రాయదుర్గం పట్టణంలోని కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణంలో చెత్తాచెదారాన్ని పూర్తిగా తీసివేసి పరిశుభ్రం చేశారు. అనంతరం సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. లక్ష్మీనారాయణ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ,ప్రకృతి పచ్చదనానికి ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని కళాశాలలో అందమైన పచ్చదనాన్ని కాపాడుటకు మరిన్ని మొక్కలు నాటి వాటిని కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పచ్చదనము ప్రాధాన్యతను కాపాడుతామని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డి. నారాయణ అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శ్రీనివాసులు , అధ్యాపకులు పరిషా ఫిర్దోస్, సునీల్ కన్నా, బాబు ,పాలరాజు, శ్రీరామ్ రెడ్డి, చంద్రశేఖర్ , మల్లికార్జున, పిడి ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి కోదండరాములు సి. నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతికి పచ్చదనమే అందం




**రాయదుర్గం (అనంతభూమి):** పట్టణ కేంద్రంలోని కేటీయస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత కళాశాల ఆవరణంలో చెత్తాచెదారాన్ని పూర్తిగా తీసివేసి పరిశుభ్రం చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. లక్ష్మీనారాయణ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రకృతి పచ్చదనానికి ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని కళాశాలలో అందమైన పచ్చదనాన్ని కాపాడుటకు మరిన్ని మొక్కలు నాటి వాటిని కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి పచ్చదనము యొక్క ప్రాధాన్యతను కాపాడుతామని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డి నారాయణ అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసులు,అధ్యాపకులు పరిషా ఫిర్దోస్, సునీల్ కన్నా, బాబు ,పాలరాజు, శ్రీరామ్ రెడ్డి, చంద్రశేఖర్,మల్లికార్జున, పిడి ప్రశాంత్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి కోదండరాములు సి. నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

06:37

**EDUCATIONAL TOUR BY B.COM STUDENTS**

**Day 1: Exploring Chikmagalur**

The tour began in the Chikmagalur district of Karnataka.

The students visited Kallathgiri Waterfalls, known for its natural beauty.

They also paid their respects and offered prayers at the Veerabhadra Swamy Temple.




**14. Educational Tour by B.Com CA students 21st to 23rd Sept 2025**
**DAY-1**

**Day 2: Visiting spiritual centers**

On the second day, the students toured several revered religious sites.

The group visited Sringeri , a historic town known for its famous Shankaracharya math.

They also traveled to Horanadu and Dharmasthala.

A highlight of the day was the visit to the religious site of Sarada Shakti Peetam.




# Educational Tour by B.Com CA students 21st to 23rd Sept 2025
# DAY-2

**Day 3: Enjoying coastal nature**

The third day took the students to Honnavar, a coastal town.

They enjoyed the scenic sunset at Eco Beach.

The students experienced the thrill of boating in the Sharavathi backwaters.

**Conclusion**

The educational tour concluded with the students and accompanying faculty safely returning to the college. The faculty members, including Vinod Kumar, Lakshminarayana, Pandu Ranga, and Vice Principal Dr. Srinivasulu, were also accompanied by their families on the trip.




## Educational Tour by B.Com CA students 21st to 23rd Sept 2025
## DAY-3

# Glimpse of Educational Tour










NSS DAY CELEBRATIONS

National Service Scheme Goal is National Development"National Service Scheme Day was celebrated today at the local KTS Government Degree College. A portrait of Gandhiji was paid tribute to. In a meeting organized on this occasion, the college principal, Dr. K Lakshminarayana, addressed the NSS volunteers and said that the goal of the National Service Scheme is to develop our country. He wanted them to carry this sense of service that was formed in the college with them in the society and adopt the quality of serving the poor in the society. With the aim of serving the society, the volunteers are donating blood in the spirit of the National Service Scheme. He said that blood donation was done extensively from the college last year, and that when a man becomes a god, he becomes a god. College vice principal, Dr. B Srinivasulu, joked that the college has four pillars, of which NCC is one pillar, and NSS 3 units are the three pillars. The guest of honour, the coordinator of the local public knowledge platform, Jagadish, said that the spirit of service should start from home and that volunteers should not think about what society has given to them but what they have given to the society. The NSS program officers and teachers expressed their views to the assembly and said that NSS is for social responsibility and social discipline, and that they should have a spirit of selfless service and further enhance the reputation of the college. On this occasion, the best volunteer mementos were presented to the volunteers who were working very well in the three NSS units. Faculty members Jakkala Kiran, Sunil Kanna, Parisha Firdos, Babu, Vijay Kumar, Palaraju, Nagaraja Reddy, Lakshminarayana, GCV Prasad, NCC CTO Bala Narasimhulu, Govardhan, Mallikarjuna, NSS Program Officers D Narayana, G Kodandaramulu, C. Dodda Nagappa and others participated in this program.




## 15. NSS Day Celebrations on 24.09.2025

# Press Clippings on NSS Day Celebrations

## దేశాభివృద్ధే జాతీయ సేవా పథక లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న
కళాశాల ప్రిన్సిపల్ కే లక్ష్మీనారాయణ

**రాయదుర్గం రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
రాయదుర్గం స్థానిక కే.టీ.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన దేశాభివృద్ధి కావాలంటే జాతీయ సేవా పథక లక్ష్యమని కళాశాలలో మీలో ఏర్పడిన ఈ సేవాభావాన్ని సమాజంలో కూడా కలిగి ఉండి సమాజంలో పేదవారికి సేవ చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో వాలంటీర్లు జాతీయ సేవా పతాక స్ఫూర్తితో రక్తదానం చేస్తున్నారని గత ఏడాది కళాశాల నుండి విరివిగా రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు. మనిషి దేవుడు ఎప్పుడు అవుతాడంటే తనలో సేవా భావం కలిగినప్పుడే అని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాసులు మాట్లాడుతూ కళాశాలకు నాలుగు మూల స్తంభాలున్నాయనీ అందులో ఎన్సిసి ఒక స్తంభం కాగా ఎన్ఎస్ఎస్ 3 యూనిట్లు మూడు మూల స్తంభాలని చమత్కరించారు. అతిథి గా విచ్చేసిన స్థానిక జనవిజ్ఞాన వేదిక కోఆర్డినేటర్ జగదీష్ మాట్లాడుతూ సేవా భావం ఇంటి నుంచే మొదలు కావాలని ఇంట్లో తల్లిదండ్రుల మాటలకు శిరసా వహించాలన్నారు. సమాజం మనకు ఏమిచ్చింది అని కాకుండా సమాజానికి మనం ఏమి ఇచ్చాము అనే భావాన్ని వాలంటీర్లు అలవర్చుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు అధ్యాపకులు సభకు తమ భావాలను తెలియజేస్తూ ఎన్ఎస్ఎస్ ఎందుకంటే సామాజిక బాధ్యత సామాజిక క్రమశిక్షణ కొరకే అనీ నిస్వార్థ సేవ భావాన్ని కలిగి ఉండి కళాశాల ఖ్యాతిని ఇంకా పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మూడు ఎన్ఎస్ఎస్ యూనిట్లలో చాలా చక్కగా పనిచేస్తున్న వాలంటీర్లకు ఉత్తమ వాలంటీర్ మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జక్కల కిరణ్ సునీల్ కన్న పరిషా ఫిర్దోస్ బాబు విజయ్ కుమార్ పాలరాజు నాగరాజా రెడ్డి లక్ష్మీనారాయణ జీసీవీ ప్రసాద్ ఎన్సిసి సీటీఓ బాల నరసింహులు గోవర్ధన్ మల్లికార్జున ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ జి కోదండరాములు సి.దొడ్డ నాగప్ప పాల్గొన్నారు.



# THANK YOU